RNI-TELTEL/2017/72695

శుభ తెలంగాణ

3 ఆగస్టు 2023

గురువారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :149

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కాంగ్రెస్ హెచ్చరిక వల్లే కేసీఆర్ రుణమాఫీ ప్రకటన

- రుణమాఫీ ప్రకటన కాంగ్రెస్ పార్టీ విజయమన్న రేవంత్
- ఉద్యమాలు, పోరాటాల ఒత్తిడితో ప్రకటించారన్న టీపీసీసీ చీఫ్
- రుణమాఫీ అమలు చేయకుంటే బ్యాంకుల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించామని వెల్లడి



వివరాలు 2లో..

# గవర్నర్ యాక్టివ్..

## బ్లేమ్ గేమ్ పై తమిళిసై కౌంటర్

- వరదలు, స్త్రీ సంక్షేమంపై దృష్టి
- వరంగల్ లో పర్యటిస్తున్న గవర్నర్
- గందరగోళంలో ప్రైవేటు వర్సిటీల విద్యార్థులు
- శ్రీనిధి, గురునానక్ వర్సిటీలో నిత్యం గొడవలు
- ఆమోదానికి ముందే వర్సిటీల పేరిట అడ్మిషన్లు
- తాను కారణం కాదంటూ క్లారిటీ ఇచ్చిన తమిళిసై



హైదరాబాద్(శుభ తెలంగాణ): గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. గత కొంతకాలంగా పాలనా వ్యవహారాలను పెద్దగా పట్టించుకోలేదు. ఇవాళ ఏకంగా వరంగల్ లో వరద ప్రాంతాలను సందర్శిస్తుండటం విశేషం. బ్లేమ్ గేమ్ పై స్ట్రాంగ్ కౌంటర్స్ ఇస్తూ మళ్లీ వార్తల్లో నిలుస్తున్నారు. కావేరీ వ్యవసాయ విశ్వవిద్యాలయం, గురునానక్ , ఎంఎన్ఆర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ (ఇక్మార్), శ్రీనిధి యూనివర్సిటీల ఏర్పాటు కోసం బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన ప్రభుత్వం అప్రూవల్ కోసం గవర్నర్ కు పంపిన విషయం తెలిసిందే. అనుమతి, గెజిట్ ఏమీ చూసుకోకుండానే శ్రీనిధి, గురునానక్ కాలేజీలు వర్సిటీల అవతారమెత్తాయి. కేవలం కేబినెట్ ఆమోదం ఆధారంగా ఈ సంస్థలు వర్సిటీల పేరిట అడ్మిషన్లు ప్రారంభించాయి. నిజమేననుకున్న వేలాది మంది విద్యార్థులు వీటిలో చేరారు. అటు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు నిత్యం ఆందోళనబాట పడుతున్నారు. దీనికి తాను కారణమంటూ ప్రభుత్వం బద్నాం చేస్తోందని గవర్నర్ కౌంటర్ అటాక్ కు దిగారు. రాజ్ భవన్ కు బిల్లును పంపిన తర్వాత తాను పూర్వాపరాలు పరిశీలించాల్సి ఉంటుందని, తన సందేహాలను ప్రభుత్వం నివృత్తి చేయాల్సి ఉంటుందని అవేమీ చేయకుండానే తాను ఎలా సంతకం పెడతానని గవర్నర్ ప్రశ్నిస్తున్నారు. సందేహాలున్న బిల్లులను వెనక్కి పంపానని చెబుతున్నారు.

వరద నష్టంపై కేంద్రాని నివేదిక వరద బాధితులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, నష్టం తీవ్రంగా ఉందని కోరుతూ బీజేపీ, కాంగ్రెస్ కిసాన్ సెల్ నిన్న గవర్నర్ కు వినతిపత్రం సమర్పించాయి. దీనికి స్పందించిన తమిళిసై ఇవాళ వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నారు. వరద నష్టాన్ని పరిశీలించడంతోపాటు బాధితులతో మాట్లాడి కేంద్రానికి నివేదిక పంపనున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇక్కడ వరదలు వస్తే సీఎం కేసీఆర్ మహారాష్ట్రలో పొలిటికల్ టూర్లు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేసిన ఫిర్యాదులు, మీడియాలో వచ్చిన కథనాలను బేస్ చేసుకున్న గవర్నర్ స్వయంగా రంగంలోకి దిగడం విశేషం. ఈ సందర్భంగా ముంపు ప్రాంతాల్లో రెడ్

వివరాలు 2లో..

## పులివెందులలో నా సభకు ఎంతమంది వచ్చారో జగన్ చూడాలి



- పులివెందుల గడ్డపై చంద్రబాబు గర్జన
- చంద్రబాబు సభకు ఇసుకేస్తే రాలనంతగా జనం
- రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించిన టీడీపీ అధినేత
- పులివెందుల ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని వెల్లడి
- ఈ జనసందోహాన్ని చూసైనా తాడేపల్లి నేతలో మార్పు రావాలని వ్యాఖ్యలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కడప జిల్లా పులివెందుల గడ్డపై సింహగర్జన చేశారు. తనను తక్కువ అంచనా వేయొద్దని, కొదమసింహంలా అణచివేస్తానని వైసీపీ నేతలను హెచ్చరించారు. పులివెందులలో తన సభను అడ్డుకునేందుకు ప్రయత్నించారని, ఎవరొస్తారో రండి చూసుకుందాం అంటూ

వివరాలు 2లో..

## ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం చేయండి

### సీసీటీవీలతో నిఘా పెంచండి.. సుప్రీంకోర్టు ఆదేశం



హైదరాబాద్(శుభ తెలంగాణ): :హర్యానాలో చెలరేగిన ఘర్షణలకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ మద్దతుదారులు ఢిల్లీలో నిరసనలు చేపడుతుండటంపై అధికార యంత్రాంగానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీలో భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించి,


వివరాలు 2లో..

### కొనసాగుతున్న చీతాల మరణాలు...

## మరో చీతా మృత్యువాత

- భారత్ లో 70 ఏళ్ల కిందట అంతరించిన చీతాల జాతి
- తిరిగి వృద్ధి చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు
- ఆఫ్రికా దేశాల నుంచి చీతాలను తీసుకువచ్చిన వైనం
- ఇప్పటివరకు 9 చీతాల మృతి

వివరాలు 2లో..




## తరుణ్ చుగ్ సమక్షంలో బీజేపీలో చేరిన సినీ నటి జయసుధ

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తరుణ్ చుగ్
- మోదీ చేసిన అభివృద్ధిని చూసి పార్టీలోకి వచ్చారన్న బీజేపీ నేత
- జయసుధ రాకతో బీజేపీలో మరింత ఉత్సాహం వస్తుందన్న కిషన్ రెడ్డి
- నేను బీజేపీలో చేరానంటే చాలామందికి ఆశ్చర్యం వేయవచ్చు కానీ: జయసుధ
- కులాలు, మతాలపరంగా కాకుండా ప్రజలకు మంచి చేయాలనే బీజేపీలో చేరానని వెల్లడి
- మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందని ప్రశంస
- బీజేపీలో చేరికపై ఏడాదిగా చర్చలు జరుగుతున్నాయన్న జయసుధ
- తన పోటీపై జరిగేదంతా ప్రచారం మాత్రమేనని స్పష్టీకరణ

హైదరాబాద్(శుభ తెలంగాణ): కులాలు, మతాలపరంగా కాకుండా తాను ప్రజలకు మంచి చేయాలనుకుంటున్నానని, అందుకే బీజేపీలో చేరానని ప్రముఖ సినీ నటి జయసుధ అన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తాను బీజేపీలో చేరడానికి ముఖ్య కారణం ప్రధాని నరేంద్ర మోదీ అని, ఆయన నాయకత్వంలో భారత్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ విషయాన్ని తాను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని, అందరికీ తెలిసిందే అన్నారు. తాను బీజేపీలో చేరానంటే చాలామందికి ఆశ్చర్యం వేయవచ్చునని, కానీ కులాలపరంగా కాకుండా మంచి కోసం పని చేయాలని భావిస్తున్నానని చెప్పారు. బీజేపీలో చేరడంపై ఏడాదిగా చర్చలు

వివరాలు 2లో..



## సర్వే ఆధారంగానే టికెట్లు.. ముందే హామీలివ్వడం ఉండదు



హైదరాబాద్(శుభ తెలంగాణ): శాస్త్రీయంగా సర్వేలు చేసి, అభ్యర్థుల విజయావకాశాలను అంచనా వేసి అధిష్టానం టికెట్స్ ఖరారు చేస్తుందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ముందే హామీలు ఇవ్వడం

వివరాలు 2లో..

# మాది రాజకీయ పార్టీ..

## మంచి చేసే దిల్, దమ్ము కేసీఆర్ కే ఉంది!

- ఎన్నికలనుకో.. ఏమన్నా అనుకో
- నిన్నటి దాక ఆర్టీసీ కార్మికులు ఇబ్బంది పడ్డరు
- వాళ్లకు న్యాయం జరిగిందా..? లేదా..?
- వాళ్ల భవిష్యత్ మంచిగైందా..? లేదా..?
- హాట్ టాపిక్ గా మంత్రి మల్లారెడ్డి కామెంట్స్

వివరాలు 2లో..



## రైతు రుణమాఫీ పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశం



- కేంద్రం తీరు వల్లే రుణమాఫీ జాప్యమైనట్లు ఆరోపణ
- నిధుల విషయంలో కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శ
- సెప్టెంబర్ 2వ వారం లోపు రుణమాఫీ పూర్తి చేయాలని ఆదేశం

వివరాలు 2లో..



## భవిష్యత్తు తరాలకోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్

- మహిళా,శిశుసంక్షేమశాఖ సమీక్షలో సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి
- అంగన్ వాడీ కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలి
- మూడో తరగతి నుంచి టోఫెల్ శిక్షణ ఇచ్చే కార్యక్రమం మొదలయ్యింది
- ఫ్యామిలీ డాక్టర్ గ్రామాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా అంగన్‌వాడీలను సందర్శించాలి
- మాంటిస్సోరి విద్యావిధానంపై సమావేశంలో చర్చించిన సీఎం

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆరోగ్యవంతమైన భవిష్యత్తు తరాలకోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేశామని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నిధులకు వెనుకాడకుండా..

## అందుకే జేడీ, తోట చంద్రశేఖర్ వంటి వారు పవన్ ను వదిలేశారు



- పవన్ మాతో కలువు అంటూ కేఏ పాల్ విజ్ఞప్తి
- నాలుగేళ్ల నుంచి రమ్మంటున్నా రావడంలేదని పవన్ పై అసంతృప్తి
- పవన్ కు నిలకడలేదని విమర్శలు
- తాను రియల్ కాపునంటూ కేఏ పాల్ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## దక్షిణ భారత దేశంలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్!

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడోసారి గెలుస్తుందన్న మంత్రి
- అధికారంలోకి వచ్చాక మొదటి ఆరు నెలలు రాజకీయం చేస్తే చాలని వ్యాఖ్య
- కేసీఆర్ చెప్పిన మాటలను మొదట ఎవరూ నమ్మలేదన్న కేటీఆర్

వివరాలు 2లో..



# పులివెందులలో నా సభకు ఎంతమంది వచ్చారో జగన్ చూడాలి

- మొదటి పేజి తరువాయి

సీఎం జగన్ సొంత నియోజకవర్గంలో సవాల్ విసిరారు. తన సభకు భారీగా జనం తరలిరావడం పట్ల చంద్రబాబు రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించారు. ఇవాళ పులివెందులలో నా సభకు ఎలాంటి స్పందన వచ్చిందో జగన్ చూడాలి అని వ్యాఖ్యానించారు. పులివెందుల ప్రజల్లో ఇప్పుడు తిరుగుబాటు కనిపిస్తోందని అన్నారు. ఈ ప్రజలను చూసైనా తాడేపల్లిలో ఉన్న నేతలో మార్పు రావాలని ఎత్తిపొడిచారు. స్థానిక టీడీపీ నేతలు వై నాట్ పులివెందుల? అంటున్నారు.

పోలవరం ప్రాజెక్టును నాశనం చేసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. కేంద్రం ఆంధ్రులకు ఇచ్చిన పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని విమర్శించారు. ప్రాజెక్టుల పేరిట రూ.5 వేల కోట్లు దోచుకోవాలన్నది జగన్ ప్రణాళిక అని ఆరోపించారు. పులివెందుల రైతులను జగన్ దారుణంగా మోసం చేశాడని అన్నారు. పులివెందులలో టన్నెల్ అంటున్నారు... అది మోసం కాదా? అని నిలదీశారు. నీళ్లు లేని కాలువలకు కనెక్షన్ ఇస్తాడంట అంటూ చంద్రబాబు ఎద్దేవా చేశారు. రాయలసీమ ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని చంద్రబాబు కొనియాడారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చాకే, చెన్నైకి నీళ్లు ఇవ్వాలని నాడు ఎన్టీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్ఆర్ బీసీ ప్రారంభించిన వ్యక్తి ఎన్టీఆర్ అని వెల్లడించారు. "నేను వచ్చాక ముచ్చుమర్రిలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేశాను. జీడిపల్లి నుంచి రెండు టీఎంసీల నీరు తీసుకువచ్చి పంటలు కాపాడాను. గండికోట ప్రాజెక్టుకు నీరు తెచ్చిన ఘనత మాదే. పైడిపాలెంకు నీళ్లు తీసుకెళ్లాం... పులివెందులకు నీళ్లు తెచ్చిన ఘనత మాదే. పట్టిసీమ నుంచి నీళ్లు తెచ్చి రాయలసీమకు నీళ్లు ఇచ్చాం. గోదావరి నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకురావడమే నా జీవిత ఆశయం. నల్లమలలో 32 కి.మీ టన్నెల్ ద్వారా బనకచర్లకు నీరు ఇస్తాం. బనకచర్ల ద్వారా రాయలసీమలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు వస్తాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా మార్చుతాం. మేం అధికారంలోకి వచ్చాక గండికోటలో రాయల వారి విగ్రహం ఏర్పాటు చేస్తాం. పులివెందులకు హైవే వస్తుందంటే అది టీడీపీ ఘనతే. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలని తపించాను. కానీ, వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదు. కానీ టీడీపీ అధికారంలోకి వచ్చాక రాయలసీమలోని ప్రతి ఎకరానికీ నీరిచ్చే బాధ్యత నాదే" అంటూ చంద్రబాబు ప్రసంగించారు. "నిన్న ఈ ముఖ్యమంత్రి అంటున్నాడు... విశాఖలో ఓ షాపింగ్ మాల్ కడుతున్నాడంట... దానికి ఈయనే భూమిపూజ చేశాడంట. ఇప్పుడు ఆ షాపింగ్ మాల్ తో ఉత్తరాంధ్ర అభివృద్ధి జరిగిపోయిందంట... ఏం తమ్ముళ్లూ... ఈ ముఖ్యమంత్రి ఏం మాట్లాడినా మనం నమ్మాలి! ఆయన ఏం మాట్లాడినా మనం విమర్శించకూడదు" అంటూ ధ్వజమెత్తారు. "ఈ మహానాయకుడు ఇంగ్లీషు మీడియం పెడతాడంట... మీకందరికీ తెలివి వస్తుందంట... ఉద్యోగాలు వస్తాయంట! వేముల జూనియర్ కాలేజీని చూస్తే... నాడు-నేడుతో విద్య ఎంతో అభివృద్ధి చెందిందని ప్రచారం చేసుకున్నాడు. కానీ వేముల జూనియర్ కాలేజీలో ఉత్తీర్ణత శాతం సున్నా... ఏమనాలి ఈయనను? గొప్ప నాయకుడు కదూ!" అంటూ ఎద్దేవా చేశారు.

"నేను గట్టిగా మాట్లాడితేనే పులివెందులలో బస్టాండ్ కట్టారు. పులివెందులలో 8 వేల గృహాలు అన్నారు... కట్టారా? పులివెందులలో ఫిష్ మార్ట్ అన్నారు... వచ్చిందా? కుందూ నదిలో ఇసుక దోపిడీ జరుగుతోంది. ఇక్కడి ఇసుకకు రెక్కలొచ్చాయి. కుందూ నది ఇసుక బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వెళుతోంది" అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు.

# మాది రాజకీయ పార్టీ..

హైదరాబాద్: ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఎన్నికల స్టంట్ అని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి చేసిన కామెంట్స్ వివాదాస్పదంగా మారాయి. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. ఇదంతా ఎన్నికల స్టంటేనా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. 'ఎన్నికలనుకో.. ఇంకా ఏమన్నా అనుకో.. మాది రాజకీయ పార్టీ వయా.. ఏమనుకుంటున్నవ్.. ఎన్నికలే అనుకో.. ఏదన్నా అనుకో.. కార్మికులకైతే న్యాయం జరిగిందా..? లేదా..? ఇయ్యాళ్ల వాళ్ల భవిష్యత్ మంచిగైందా లేదా..? ఇయ్యాలంతా వాళ్లను ప్రభుత్వ ఉద్యోగులుగా ట్రీట్ చేస్తున్నమా లేదా..? గది ఆలోచన చెయ్యి వయా..? ఎన్నికలంటవ్.. అదంటవ్.. ఎన్నికలకు పోతున్నం.. ఎట్లయినా ఎన్నికల స్టంట్ ఉంటది.. మాది రాజకీయ పార్టీ.. కానీ చేసే దిల్ దమ్ము , ధైర్యం కావాలె.. వాళ్లను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చాల్నంటె ఎంత ధైర్యం కావాలె.. ఎంత ఫండ్స్ కావాలె.. ఎంత దిల్ కావాలె..? అది మా కేసీఆర్ కే ఉంది.. ఆ గుండె'అని అన్నారు.

ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎప్పటి నుంచో ఆర్టీసీ నష్టాల్లో ఉన్నదని, ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. నిన్నటి దాకా ఆర్టీసీ కార్మికులు అనేక ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి నిన్నటి దాకా ఉన్నది కేసీఆర్ ప్రభుత్వం అనే విషయం మంత్రి మర్చిపోయారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొన్న క్యాబినెట్ లో పెద్ద ఎత్తున కేసీఆర్.. ఆర్టీసీ కార్మికులకు డబుల్ క మీఠా.. డబుల్ ధమాకా ఇచ్చారని చెప్పారు. ఆర్టీసీ వాళ్లు తాము ప్రభుత్వ ఉద్యోగులం అవుతామని ఎప్పుడూ ఊహించలేదని చెప్పారని మంత్రి కామెంట్ చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీ ఉద్యోగులనుప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించిందని, ప్రజారవాణశాఖ పేరుతో ఓ డిపార్ట్ మెంటును స్టార్ట్ చేసిందనే విషయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. అప్పట్లోనే ఆర్టీసీ సంఘాలు ఏపీలో మాదిరిగా తమనూ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని మంత్రి మర్చిపోయినట్టున్నారనే కామెంట్స్ వస్తున్నాయి. సాక్షాత్తూ కార్మికశాఖ మంత్రే ఎన్నికల స్టంట్ అంటూ కామెంట్లు చేయడం హాట్ టాపిక్ గా మారింది.

# దక్షిణ భారత దేశంలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్!

**హైదరాబాద్** :వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ కొడతారని తెలంగాణ మంత్రి కేటీ రామారావు అన్నారు. హైదరాబాద్‌లోని హస్తినాపురంలో లబ్ధిదారులకు భూక్రమబద్ధీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... మూడోసారి గెలిచి దక్షిణ భారత దేశంలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదిద్దుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చాక మొదటి ఆరు నెలలు రాజకీయం చేస్తే చాలని, మిగతా నాలుగున్నరేళ్ళ పాటు అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు ఏం చేయాలనే దానిపై దృష్టి సారించాలన్నారు. ఇరవై నాలుగు గంటలూ రాజకీయం చేయాల్సిన అవసరం లేదన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరన్నారు. హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఆగస్ట్ 15 నుండి అక్టోబర్ లోపు నియోజకవర్గానికి నాలుగువేల డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు.

గృహలక్ష్మి పథకం కింద ప్రతి నియోజకవర్గంలో మూడువేల కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సాయం చేస్తామన్నారు. పక్కా ఇళ్ల విషయంలో కాంగ్రెస్ చేస్తోన్న ఆరోపణలను మంత్రి ఖండించారు. కేసీఆర్ వయస్సుకు గౌరవం ఇవ్వకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. హైదరాబాద్ ప్రజల అవసరం దృష్ట్యా ఇప్పటికే 70 కిలో మీటర్ల మెట్రో రైలు మార్గం పూర్తయిందని, తక్కువ ఖర్చుతో ఓఆర్ఆర్ చుట్టూ 159 కిలో మీటర్ల మెట్రోకు ప్రణాళికలు రచించినట్లు చెప్పారు. భూసేకరణ పూర్తి చేశాక, 314 కిలో మీటర్ల మెట్రో మార్గాన్ని నాలుగేళ్లలో ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. వందేళ్లను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

కేసీఆర్ మొదట ఏం చెప్పినా నమ్మలేదని, కానీ అన్నింటిని సుసాధ్యం చేస్తున్నారన్నారు. తెలంగాణ సాధిస్తానని కేసీఆర్ బయలుదేరిన రోజు చాలామంది నమ్మలేదని, దీనిని సాధ్యం చేశారని చెప్పారు. తెలంగాణ వచ్చాక తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం కడతానని కేసీఆర్ చెబితే ఎవరూ నమ్మలేదన్నారు. సాధారణంగా ఏదైనా ప్రాజెక్టు పూర్తయ్యేసరికి నలుగురైదుగురు ముఖ్యమంత్రులు మారుతారన్నారు. కానీ అయిదేళ్లలోనే కేసీఆర్ కాళేశ్వరాన్ని పూర్తి చేశారన్నారు. ఇంటింటికీ నల్లా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య, పాలమూరు వలసలు.. ఇలా ఒక్కో సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు.

# సర్వే ఆధారంగానే టికెట్లు..
## ముందే హామీలివ్వడం ఉండదు

- మొదటి పేజి తరువాయి

అనేది ఉండదని ఆయన స్పష్టంచేశా రు. హైదరాబాద్‌లో భట్టి మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏదీ నెరవేరలేదు. నా పాదయాత్రలో ప్రజల సమస్యలు ఎన్నో కళ్లారా చూశా. ఏ లక్ష్యాల కోసం తెలంగాణ తెచ్చుకున్నామో అవేవీ కనిపించడం లేదు. రాష్ట్రం రూ.5 లక్షల కోట్ల అప్పుతో ఉంది. వరదలు, విపత్తుల నిర్వహణలో ప్రభుత్వ యంత్రాంగం స్తబ్దుగా ఉండిపోయింది. ముఖ్యమంత్రి స్వయంగా ప్రాజెక్ట్ డిజైన్స్ రూపొందించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. అశాస్త్రీయంగా ప్రాజెక్టులు కడుతున్నారు. కాళేశ్వరం అలాగే కట్టారు. సీతారామ సాగర్ అలాగే కడుతున్నారు. ఇతర పార్టీల్లో స్వేచ్ఛ, అంతర్గత ప్రజాస్వామ్యం లేక కాంగ్రెస్?లోకి వస్తున్నారు. మా పార్టీ వ్యక్తులపై కాదు, సిద్ధాంతం మీద నడుస్తోంది.

శాస్త్రీయంగా సర్వేలు చేసి, అభ్యర్థుల విజయావకాశాలను అంచనా వేసి అధిష్టానం టికెట్స్ ఖరారు చేస్తుంది. ముందే హామీలు ఇవ్వడం అనేది ఉండదు. షర్మిల చేరిక మీద వార్తలు నేనూ చూశాను. అంతకు మించి సమాచారం లేదు. అధిష్టానం చూసుకుంటుంది' అని విక్రమార్క తెలిపారు.

# తరుణ్ చుగ్ సమక్షంలో బీజేపీలో చేరిన సినీ నటి జయసుధ

- మొదటి పేజి తరువాయి

జరుగుతున్నాయని, అమిత్ షాను కూడా కలి శామన్నారు. నటిగా తాను అందరికీ చెందిన వ్యక్తిని అన్నారు. ప్రజలకు... పేదలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే బీజేపీని ఎంచుకు న్నట్లు చెప్పారు. తాను సికింద్రాబాద్, ముషీరాబాద్‌ల నుండి పోటీ చేస్తాననేది కేవలం ప్రచారం మాత్రమే అన్నారు. తాను ఇక సినిమాల కంటే రాజకీయాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని చెప్పారు.

# గవర్నర్ యాక్టివ్..

- మొదటి పేజి తరువాయి

క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన సహాయ చర్యలపైనా రివ్యూ చేయనున్నారు.

**పలు మీటింగ్స్ కు హాజరు**

ప్రభుత్వం పట్టించుకోకున్నా గవర్నర్ తమిళిసై తన పని తాను చేసుకుపోతున్నారు. రాజ్ భవన్ కేంద్రంగా కార్యక్రమాలన్నీ నిర్వహిస్తుండటం విశేషం. మహిళల ఆరోగ్యంపై ఫౌండేషన్ ఫర్ సిటీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. నిన్న మారియట్ లో జరిగిన సౌత్ ఇండియా మీడియా సమ్మిట్ కు హాజరై మీడియా రోల్ పై మాట్లాడారు. అంతకు ముందు జూన్ 2న జరిగిన రాష్ట్రావతరణ వేడుకలకు సర్కారు ఆహ్వానించకున్నా రాజ్ భవన్ లో వేడుకలను నిర్వహించారు. ఇలా తనదైన శైలిలో దూసుకుపోతుండటం విశేషం.

# కాంగ్రెస్ హెచ్చరిక వల్లే కేసీఆర్ రుణమాఫీ ప్రకటన: రేవంత్ రెడ్డి

రేపటి నుండి రుణమాఫీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడంపై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పందించారు. రుణమాఫీ ప్రకటన కాంగ్రెస్ పార్టీ విజయం అన్నారు. ఉద్యమాలు, పోరాటాల ఒత్తిడితోనే కేసీఆర్ రుణమాఫీని ప్రకటించారన్నారు. కాంగ్రెస్ నేతలు సీఎస్‌ను కలిసి రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. రుణమాఫీని అమలు చేయకపోతే బ్యాంకుల ముందు ధర్నా చేస్తామని కాంగ్రెస్ హెచ్చరించిందని, దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో కేసీఆర్ ప్రకటన చేశారన్నారు. కేసీఆర్ అసమర్థత వల్ల రుణమాఫీ నాలుగేళ్లు ఆలస్యమైందన్నారు.

# అందుకే జేడీ, తోట చంద్రశేఖర్ వంటి వారు పవన్ ను వదిలేశారు

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి తనదైన శైలిలో ఏపీ రాజకీయాలపై స్పందించారు. ప్రజాశాంతి పార్టీతో చేయి కలపాలని నాలుగేళ్ల నుంచి పవన్ కల్యాణ్ ను కోరుతున్నామని, కానీ పవన్ కల్యాణ్ రావడంలేదని విమర్శించారు. తనకు మోదీయే ముద్దు అంటున్నారని వ్యాఖ్యానించారు. కానీ పవన్ ఢిల్లీ వెళితే మోదీ, అమిత్ షా అపాయింట్ మెంటే ఇవ్వరని... తాను ఇప్పుడు ఢిల్లీ వెళ్లినా మోదీ, అమిత్ షా తనను వెంటనే కలుస్తారని కేఏ పాల్ చెప్పుకొచ్చారు. కానీ వాళ్లు తనకు అవసరం లేదని పేర్కొన్నారు.

"2019లో నాదే తప్పు. ఒకరితో పొత్తులు పెట్టుకుందామని చివరి వరకు ఆగాం. వారు మోసం చేశారు... అమ్ముడుపోయారు. పవన్ కల్యాణ్ కు నిలకడలేదు. పవన్ నిలకడగా ఉంటూ, ప్రజాశాంతి పార్టీతో కలిస్తే జనసేనకు ఓటు బ్యాంకు పెరుగుతుంది. నిలకడ లేకనే, కాపులందరూ ఆయనకు దూరమయ్యారు. తోట చంద్రశేఖర్ వంటి రిటైర్డ్ ఐఏఎస్, 'జేడీ' లక్ష్మీనారాయణ వంటి రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు, రావెళ్ల కిశోర్ వంటి నేతలు కూడా జనసేనలో చేరి వెంటనే వదిలేశారు. కాపులు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు పవన్ ను వదిలేశారు. వీళ్లందరూ ఎందుకు వదిలేశారంటే కారణం ఒక్కటే. మోదీకి పవన్ మద్దతు ఇవ్వడమే. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే మోదీ. అందుకే పవన్ ను నాతో కలవమంటున్నాను. నేను రియల్ పెద్ద కాపును, మున్నూరు కాపును... బీసీని. నువ్వు మన బీసీలను, కాపులను తప్పుదోవ పట్టించి మూడ్నాలుగు శాతం ఓట్లను చీల్చవద్దు" అంటూ పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి కేఏ పాల్ వ్యాఖ్యానించారు.

# భవిష్యత్తు తరాలకోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్

- మొదటి పేజి తరువాయి

ఏ రాష్ట్రంలో లేని విధంగా ఖర్చుచేసి గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. మహిళా,శిశు సంక్షేమశాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమీక్ష నిర్వహించారు. ఫౌండేషన్ స్కూల్‌లో చిన్నారులకు బోధనపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం.ప్రత్యామ్నాయ బోధనా విధానాలపై పరిశీలన చేయాలని అధికారులకు ఆదేశం.

ఇంగ్లిషు భాషలో పరిజ్ఞానం, ఉచ్చారణ బాగుండేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం. గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే వైయస్ఆర్ సంపూర్ణ పోషణ, వైయస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ %--% టేక్ హెూం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించిన సీఎం వైయస్.జగన్.

ముఖ్యమంత్రి చేతుల మీదుగా డ్రైరేషన్ అందుకున్న గర్భిణీలు, బాలింతలు.

– గతంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పౌష్టికాహారం కోసం గత ప్రభుత్వం ఏడాదికి సుమారు రూ.450 నుంచి రూ.500 కోట్లు ఖర్చు చేస్తే.. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం పౌష్టికాహారం కోసం ప్రతిఏటా చేస్తున్న ఖర్చు సుమారుగా రూ.2300 కోట్లు.

# కొనసాగుతున్న చీతాల మరణాలు... మరో చీతా మృత్యువాత

హైదరాబాద్ : భారత్ లో చీతాలు అంతరించిపోయిన నేపథ్యంలో, దేశంలో వాటి సంతతిని వృద్ధి చేయడం కోసమని ఆఫ్రికా దేశాల నుంచి చీతాలను తీసుకురాగా, ఆ చీతాలు వరుసగా మృత్యువాతపడడం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. తాజాగా మధ్యప్రదేశ్ లోని కునో నేషనల్ పార్క్ లో మరో చీతా కన్నుమూసింది. ఆ చీతా పేరు ధాత్రి. దాని ఆఫ్రికా నామధేయం తిబ్లిసి. కునో అభయారణ్యంలో ఇది చనిపోయి ఉండగా ఈ ఉదయం గుర్తించారు. పోస్టుమార్టం అనంతరం, దీని మరణానికి గల కారణాలు వెల్లడి కానున్నాయి.

భారత్ లో చీతాలు 70 ఏళ్ల కిందట అంతరించిపోయాయి. దాంతో, గతేడాది కేంద్రం నమీబియా, దక్షిణాఫ్రికా దేశాల నుంచి 20 చీతాలను తీసుకువచ్చింది. వీటిలో జ్వాల అనే ఆడ చీతా నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. ఇందులో మూడు పిల్లలు మరణించాయి. వీటితో కలిపి ఇప్పటివరకు మొత్తం 9 చీతాలు మృత్యువాతపడ్డాయి.

# ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం చేయండి

- మొదటి పేజి తరువాయి

సీసీటీవీలతో గట్టి నిఘా పెంచాలని సూచించింది. ఈ నిరసనల్లో ఎలాంటి ఉద్రిక్తతలు జరగకుండా నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హర్యానాలో హింస చెలరేగడంతో దేశ రాజధాని నగరంలోని సున్నిత ప్రాంతాల్లో ఇప్పటికే పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. హర్యానాలోని మేవాట్‌లో జరిగిన ఘర్షణలను వ్యతిరేకిస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ శ్రేణులు ఢిల్లీలో పలు చోట్ల30 చోట్ల నిరసనలు చేపడుతున్నారు. హర్యానాలో చెలరేగిన మత ఘర్షణల్లో ఇప్పటివరకు ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. భారీగా ఆస్తినష్టం జరిగింది. ఢిల్లీలో నిర్వహించాలనుకున్న ర్యాలీలపై స్టే విధించాలంటూ పిటిషన్ దాఖలైన నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. ఈ నిరసనల్లో ఎలాంటి హింస, విద్వేష ప్రసంగాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకోసం పారామిలటరీ బలగాలతో సహా తగిన భద్రతా సిబ్బందిని మోహరించాలని సూచించింది. అంతేకాకుండా నిరసనలను రికార్డు చేసేలా తగినన్ని సీసీటీవీలు కూడా అమర్చాలని అధికారులను ఆదేశించింది.

# రైతు రుణమాఫీ పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశం

**హైదరాబాద్** :రైతు రుణమాఫీ పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ఆదేశించారు. రేపటి నుండి రైతు రుణమాఫీ తిరిగి ప్రారంభించాలన్నారు. కేంద్రం తీరు వల్లే రుణమాఫీ జాప్యమైనట్లు తెలిపారు. తెలంగాణకు ఇవ్వాల్సిన నిధుల విషయంలో కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించడం వల్లే రుణమాఫీ ఆలస్యమైందన్నారు. ఎఫ్ఆర్‌బీఎం నిధుల్లో కేంద్రం ఏకపక్షంగా కోత విధించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు మరో రూ.19వేల కోట్ల రుణాలను అందించాల్సి ఉందని, ఈ నేపథ్యంలో రుణమాఫీని మళ్లీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి రైతు రుణమాఫీని ప్రారంభించి, సెప్టెంబర్ 2వ వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.రేపటి నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు ఇవే చివరి సమావేశాలు. మొదటి దఫా రుణమాఫీ తర్వాత నిలిపివేయడంతో ప్రతిపక్షాలు ఎప్పటికప్పుడు నిలదీస్తున్నాయి. ఎన్నికలకు ముందు అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షాలకు రుణమాఫీ ఆయుధంగా మారనున్న నేపథ్యంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకుంటున్నారని చెబుతున్నారు.

# కుందారం కెనాల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- మానవత్వంతో క్షతగాత్రులను108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించిన పాలకుర్తి సర్పంచ్ వీరమనేని. యకాంతా రావు
- పాల్వంచ నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా కొద్దిసేపటి క్రితం జరిగిన ఘటన
- అతివేగంతో నిద్ర మత్తులో చెట్టును ఢీ కొట్టిన ఎర్టీగా వాహనం
- చెట్టును బలంగా ఢీకొనడంతో నుజ్జునుజైన వాహనం
- వాహనంలో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులు
- నుజ్జునుజైన వాహనంలో ఇరుక్కుపోయిన పాప



**శుభ తెలంగాణ :** నలుగురికి తీవ్ర గాయాలు కాగా పాలకుర్తి నుండి హైదరాబాద్ వెళు_న్న పాలకుర్తి సర్పంచ్ వీరమనేని. యకాంతా రావు వెంటనే తన వాహనాన్ని అపి 108 కు సమాచారం అందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు ఆయన వెంట పాలకుర్తి ఎంపీటీసీ ఎడవెల్లి.పురుషోత్తం, మండల కో.అప్షన్ సభ్యులు సర్వర్ ఖాన్,బి.ఆర్.ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి. కృష్ణ పాల్గొన్నారు

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మాతా శిశు వైద్యశాల డైరెక్టర్ సాదం విజయలక్ష్మి



**శుభ తెలంగాణ :** ప్రకాశం జిల్లా ఒంగోలు మాత శిశు వైద్యశాలలో ఈరోజు డైరెక్టర్ శ్రీమతి సాదం విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు హాస్పిటల్ వార్డులో తిరిగి పేషెంట్లను పరామర్శించి వారికి కావలసిన మంచి పోషక భోజనం లభిస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు మా హాస్పిటల్ సిబ్బంది వైద్యులు మీకు వైద్యం ఎలా అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు హాస్పిటల్లో మంచినీరు సౌకర్యం లేదని రోగులు విన్నవించగా వెంటనే స్పందించి మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు గౌరవ బాలినేని శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాలతో హాస్పిటల్లో ఉన్న వాటర్ ప్లాంట్ ను మరమ్మతలకు పంపించడం జరిగింది. ప్రజలకు ఆరోగ్య సేవలు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని మాత శిశు వైద్యశాల అభివృద్ధికి ప్రజలకి మా గౌరవ శాసనసభ్యులు నేను మా కమిటీ ఎప్పుడు అందుబాటులో ఉంటామని ప్రజలకు తెలియపరిచారు.

# 59వ రోజు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ల సేవలు....!




**శుభ తెలంగాణ :**పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. గడియార స్తంభం సెంటర్, ఎన్ఆర్టీ సెంటర్లో రెండు అన్న క్యాంటీన్ల ద్వారా ఎంతోమంది నిరుపేదలు, యాచకులు ఆకలి తీర్చుకుంటున్నారు. బుధవారం రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 910 మందికి భోజనాలు అందించారు. అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవలు అందిస్తున్నారు. 59వ రోజు రెండు అన్న క్యాంటీన్ల వద్ద తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్ సింగ్, తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

# మునిగిన లోతట్టు ప్రాంత ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేసిన దూలపల్లి యువకులు.

**కొంపల్లి (ఆగష్టు-03). శుభ తెలంగాణ :** గత వారం క్రితం ఎదతీరుపు లేకుండా కురిసిన వర్షాలకు వాగులు.వంకళ్లకు.చెరువు కట్టలు తెగిపోవడంతో లోతట్టుగా ఉన్న ప్రాంతాలు పూర్తిగా నీట మునగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డ సంగతి తెలిసిందే.ములుగు జిల్లాలోని మేడారం.మోరంచ.లతో పాటు పలుగ్రామాలూ నీటముగాయి.అక్కడి పెద్ద ప్రజలకు రాష్టంలో ఉన్న వ్యాపారవేత్తలు.విద్యావంతులు.ఉద్యోగులు.ఆర్థికంగా ఎదుగుతూ ఉండి ప్రజలకు సాయం చేయాలనే ఆలోచన ఉన్న ప్రతిఒక్కరు ఇక్కడి ప్రజలను తోచిన విధంగా ఆదుకొని వారికీ చేయూతనివ్వాలని అక్కడి స్థానిక ఎమ్మెల్యే సీతక్క ఇచ్చిన పిలుపుతో ఎందరో మహానుభావులు తోచిన విధంగా సహాయం చేస్తున్నారు.ఇందులో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి లో ఉన్న యువకులు పూజారి మహేష్ పటేల్ మిత్ర బృందం నష్టపోయిన కుటుంబాలకు తమ వంతుగా సహాయం చేస్తామని మానవతా దృక్పధంతో 8 క్వింటాల బియ్యాన్ని మరియు నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో ప్రజలకు అందజేసారు.సీతక్క మాట్లాడుతూ పిలవగానే స్పందించి తమ వంతు సాయంగా ముందుకు వచ్చినందుకు.వారికీ ప్రత్యేక ధన్యవాదులు



తెలిపారు.మనసుంటే మార్గం ఉంటుందని చేయాలనే ఆలోచన రావడం చాల గొప్ప మనసని మేడారం సమ్మక్క-సారలమ్మల దీవెనలు అందరి కుటుంబాలకు ఉండాలని అమ్మవార్లను వేడుకునట్టుగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం....!



**శుభ తెలంగాణ :** యడ్లపాడు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీమతి విడదల రజిని...!

# తూతు మంత్రాంగ కూల్చివేతలు చేపట్టిన రెవెన్యూ అధికారులు.

బడా బాబుల అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లాలంటే భయపడుతున్న రెవెన్యూ యంత్రాంగం..






**శామీర్ పేట,ఆగస్టు2,(శుభ తెలంగాణ)** ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూముల్లో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్థులు మునిసిపల్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయంలో పలుమార్లు పిర్యాదు చేశారు. అయినా నిర్మాణాలు ఆగకపోవడంతో శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో ఇరిగేషన్ అధికారులు అధికార పార్టీకి చందిన నాయకుడి పై పిర్యాదు చేయడంతో పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువును ఆనుకొని అక్రమ నిర్మాణాల విషయంలో అధికారులు గతంలో తూతు మంత్రాంగ చర్యలు చేపట్టి ఒక్క వరస బేస్మెంట్ ను తొలిగించకుండా అధికారులు వెనుదిరిగిన సంగతి కూడా తెలిసిందే.అయితే తాజాగా బుధవారం సాయంత్రం శామీర్ పేట మండలం రెవెన్యూ అధికారులు,యంత్రాంగం అక్రమ నిర్మాణాలను అందులోనికి వెళ్ళడానికి వేసుకున్న అక్రమ రోడ్లను తొలగించడానికి వచ్చారు. గతంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేయడానికి వచ్చి ఒక్క వరుస బేస్మెంట్ కూడా తొలగించకుండా వెళ్లిన అధికారులు ఈ సారి కొద్దిగా అప్డేట్ అయ్యి పది శాతం రోడ్డును తొలగించి వెళ్లిపోయారని స్థానికులలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కూల్చివేతలకు సమయం సరిపోక,ముహూర్తం దాటిందన,ప్రజాప్రతినిధుల ఒత్తిడి వల్ల రెవెన్యూ యంత్రాంగం వెనకకు వెళ్ళారా లేదా పైనుండి విడతలవారీగా కూల్చివేతలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారా అంటూ స్థానికులలో హాస్యంకరంగా చర్చలు జరుగుతున్నాయి.ఒక పేదోడి చిన్న పాటి ఇల్లు నిర్మించుకుటే వెంటనే అక్కడ వాలిపోయి ఒక్క ఇటుకలేకుండా నెలమట్టం చేసే రెవెన్యూ అధికారులు బడ బాబుల కూల్చివేతలకు ఎందుకు వివక్ష చూపుతున్నారు అని స్థానిక ప్రజలలో ప్రశ్నగా మారింది. రెవెన్యూ అధికారులు యంత్రాంగం మిగితా నిర్మాణాలు ఎప్పుడు కూల్చివేస్తారో ఆ అక్రమ నిర్మాణాలు కూల్చివేయడానికి ముహూర్తం ఎప్పుడు ఉందో వేచి చూడాల్సిందే అని స్థానికుల్లో ఆసక్తి మొదలైంది.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల కు వరం



డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా

**మేడ్చల్/ కాప్రా ఆగస్టు 2 (శుభ తెలంగాణ):**ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త అన్నారు. బుధవారం బాలాజీ నగర్ లో గల ఆఫీస్ కార్యాలయంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ పాపయ్య నగర్ కాలనీ నివాసి కే మల్లేష్ సన్ అఫ్ యాదగిరి క్యాన్సర్ బారిన పడి చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సహకారంతో బుధవారం ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కును డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు చెక్కులు అందుకున్న కే మల్లేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని సీఎం కేసీఆర్ పేద ప్రజలకు ఇంటికి పెద్ద కొడుకుల వ్యవహరిస్తున్నాడని కొనియాడాడు ఈ కార్యక్రమంలో చంద్రారావు శ్రీమన్నారాయణ శ్రీనాథ్ సుధాకర్ గౌడ్ మూర్తి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలకు పోషకాహారం పంపిణీ....!



**శుభ తెలంగాణ :**బొప్పూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైయస్సార్ సంపూర్ణ పోషణ టెక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బొప్పూడి గ్రామం నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా బొప్పూడి గ్రామ సర్పంచ్ రమేష్ ఆజాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ , ఉపాధ్యాయుల చేతుల మీదగా అర్హులైన గర్భిణీ స్త్రీలకు బాలింతలకుపోషకాహారం అందించడం జరిగింది.

# ప్రత్తిపాటి పౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం.....!



**శుభ తెలంగాణ :** పట్టణంలో గల 26వ వార్డు లోని పుష్పాల శివన్నారాయణ మరియు అన్నపురెడ్డి ఆదిమ్మ అనారోగ్యనికి గురి అయిన ందువలన మాజీ మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు పరామర్శించిటం జరిగింది వారి కుటుంబానికి అండగా నిలిచి వారికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వార పుష్పాల శివన్నారాయణ మరియు ఆదెమ్మ గార్ల కుటుంబలకి 10,000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 26వ వార్డు %జుశ% కౌన్సిలర్ నజీర్ బేగం , యూనిట్ ఇంచార్జ్ మస్తాన్ వలి , బొబ్బిలి ప్రసాద్ ,%ూ%.లక్ష్మీ ,%ూ%.మీరావలి , %ఖ%.శివయ్య ,%దీ%. రాఘవులు ,%ాఎ% అహ్మద్ , %ాఎ%.అయుష ,%ూ%. నాగరాజు ,%ూ%. ప్రసాద్ ,%ూ%. రమేష్ ,%ూ%. నాగర్జున ,%జ%. వాసు ,%ఖ%. రమేష్ ,%ఖ%. వెంకటేష్ , దాసు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన తహశీల్దార్ ను సన్మానించి వీడ్కోలు పలికిన మీసేవ,ధరణి కంప్యూటర్ ఆపరేటర్లు



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల తహశీల్దార్ గా విధులను నిర్వహించి వికారాబాద్ జిల్లా కు బదిలీపై వెళ్లిన ప్రభులును మీసేవ,ధరణి కంప్యూటర్ ఆపరేటర్లు,సిబ్బంది మొగలిగిద్దె నర్సింలు, సురేష్, విజయ్ కుమార్. ధరణి ఆపరేటర్లు రాహుల్ రావు, మామిడిపల్లి దుర్గయ్య, మొగిలిగిద్ద వెంకటేశం, షహీద్ తదితరులు శాలువా పులమాలలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**శుభ తెలంగాణ :**మండల కేంద్రంలోని నేలపట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నేలపట్ల గ్రామ అభివృద్ధి కొరకు తన సిడిపి నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించి, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు కొరకు, హై స్కూల్ ప్రహరీ గోడ మరమత్తులకు లక్ష రూపాయలు కేటాయించి బుధవారం తన చేతుల మీదుగా అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండల పరిషత్ ఎంపిటిసి నిధుల నుండి రెండు లక్షల రూపాయలతో పద్మశాలి కాలనీలో సిసి రోడ్డు పనులను కూడా ప్రారంభించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ నేలపట్ల హైస్కూల్ ని సందర్శించి విద్యార్థుల అసౌకర్యాల గురించి టీచర్ల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైమరీ స్కూల్లో బిల్డింగును పరిశీలించి శిథిలమైన భవనాన్ని మరమ్మత్తులు చేపట్టడం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు పాల్గొని గ్రామ అభివృద్ధి పనులకు తన వంతు సహాయ సహకారాలు అందించి తన చేతుల మీదుగా అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ ,చిన్న కొండూరు



ఎంపీటీసీ సిహెచ్ వెంకటేశం ,గ్రామ ఉపసర్పంచ్ రంగం అంబాలుకేశవులు, సింగిల్ విండో డైరెక్టర్ పద్ధతి వెంకటేశం గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ బ్రాహ్మణి ,వార్డు మెంబర్లు నాగేష్, లింగేష్, అరుణ, ఆంజనేయులు ,కోఆప్షన్ సభ్యులు పాలమాకుల యాదయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల చైతన్య యాత్ర ప్రారంభం.



**శుభ తెలంగాణ :** ఆగస్టు 2 నుంచి 18 వరకు సామాజిక యాత్రను తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ సీరోల్ మండల కేంద్రంలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల కష్టనష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అదేవిధంగా అమరులైన వారిని యాది చేసుకుంటూ ఈ యాత్ర ప్రారంభించినట్లు వివరించారు. గ్రామ గ్రామాన కల్లుగీత కార్మికులను ఏకతాటిపై తీసుకొచ్చేందుకే ఈ యాత్ర కొనసాగిస్తున్నట్లు వివరించారు సిరోలు గ్రామ సెంటర్లో జెండా ఆవిష్కరించి , ఊరేగింపు నిర్వహించారు. యాత్ర ప్రారంభ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి రమణ రంగన్న గౌడ్ గ్రామ ఉపసర్పంచ్ హనుమంతుల నాగేష్ సీరోలు సొసైటీ అధ్యక్షులు గవిని వెంకన్న ఉపాధ్యక్షులు అంజయ్య ప్రధాన కార్యదర్శి కోల నాగరాజు యూత్ అధ్యక్షులు హనుమంతుల రాజు వెంకన్న శీను సభ్యులు పాల్గొన్నారు

# అనాధ బాలుడిని బాలల సంరక్షణ కేంద్రానికి తరలింపు..




**శుభ తెలంగాణ :** పిట్లం పట్టణ కేంద్రంలోని ఎస్టీ కాలనీలోని పాల్త్య రిషి తండ్రి హరి 12 సంవత్సరాలు పాక్షిక అనాధ అబ్బాయి బడి మానేసి ఇంటి వద్దనే ఉంటున్నారు అనే అంగన్వాడీ టీచర్ రాధా సమాచారం మేరకు ఈరోజు జిల్లా బాలల పరిరక్షణ విభాగం కామారెడ్డి అధికారులు గజ్జల స్వామి మరియు మాలోత్ మోహన్ పిట్లం వచ్చి పల్త్య రిషి అబ్బాయి ఇంటికి వెళ్లి తండ్రి హరి వద్ద వివరాలు సేకరించడం జరిగింది ఇట్టి విషయాన్ని కామారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి సమాచారం ఇవ్వడం జరిగింది. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు అబ్బాయిని పిట్లం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కొండ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక మరియూ ఎస్టి కాలనీ నివసులతో మాట్లాడి కామారెడ్డి బాలల సంరక్షణ కేంద్రానికి తరలించడం జరిగిందని వారు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి



**శుభ తెలంగాణ :**రాయపర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని దీక్షలు చేస్తున్న తరుణంలో నేటికీ 28వ రోజులు కావోస్తున్నా కూడా ఈ బిఆర్ ఎస్ ప్రభుత్వానికి కార్మికులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని, నేడు గ్రామపంచాయతీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన లిపాలకుర్తి కాంగ్రెస్ నేత హనుమండ్ల ఝాన్సీరెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తూది, అని హామీ ఇచ్చారు..
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమ్యా నాయక్ తదితరులు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు...

# పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్కు ఆంజనేయులు అంతిమ యాత్రలో పాల్గొన్న శ్రీ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి



**శుభ తెలంగాణ :** పాలకుర్తి మండల కేంద్రంలో నిన్న అర్ధరాత్రి జరిగిన ఆక్సిడెంట్ లో పాలకుర్తి మండల కేంద్రానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముస్కు ఆంజనేయులు ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి భౌతిక కాయనికి పూల మాలవేసి నివాళులు అర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ %మీూూ% అభ్యర్థి శ్రీ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు.....
అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ
ఆర్థిక సహాయాన్ని అందించి... అంతిమ యాత్రలో పాల్గొన్న శ్రీ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు...
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుని కోల్పోవడం చాలా బాధాకరం అని అన్నారు...ముస్కు ఆంజనేయులు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు....
ఈ కార్యక్రమంలో
రాష్ట్ర సంస్కృతిక సేనా అధ్యక్షులు చక్రాల రఘు %ాజ% సెల్ జిల్లా అధ్యక్షులు నల్ల శ్రీరామ్,%దీజ% సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ సీనియర్ నాయకులు గంగు కృష్ణమూర్తి అయ్యగారు,%ాజ% సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్,జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, చిలువేరు పెంటయ్య కారుపోతుల శ్రీనివాస్, పాలకుర్తి గ్రామ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస - భాస్కర్ అనుబంధ సంఘాల అధ్యక్షులు మాదాసు హరీష్,భైకాని ఐలేష్ యాదవ్, గాదెపాక భాస్కర్, లావుడ్యా భాస్కర్, బండిపెల్లి మణెమ్మ,మండల నాయకులు భైరు భార్గవ్, పన్నీరు వెంకన్న పెనుగొండ రమేష్,గాదెపాక ఎల్లయ్య,గోనె మహేందర్, ఎండీ నజీర్,ఎడేల్లి దండయ్య, కమ్మగాని శ్రావణ్, బోడ మహేందర్ తదితర వివిధ మండలకు సంబందించిన సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు...

# చరిత్ర విభాగంలో మండల కృష్ణవేణికి డాక్టరేట్.

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగంలో కాంట్రాక్టు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న మండల కృష్ణవేణి జార?ండ్ రాష్ట్రంలోని రాధాగోవింద్ యూనివర్సిటీలో గైడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ కుమార్ చతుర్వేది పర్యవేక్షణలో "బుద్దిస్ట్ సొసైటీ ఇన్ ఇండియన్ హిమాలయన్ రీజియన్ అనే అంశానికి సంబంధించి సమర్పించిన పరిశోధన గ్రంథానికి చరిత్ర విభాగంలో యూనివర్సిటీ పరీక్షలనియంత్రణ అధికారి డాక్టర్ అశోక్ కుమార్ చేతులమీదుగా గౌరవ డాక్టరేట్ ను పొందారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మండల కృష్ణవేణిని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకురాలు మండల కృష్ణవేణి మాట్లాడుతూ బుద్ధిస్ట్ పరిశోధన గ్రంథం రాయడానికి నా వెన్నంటి నన్ను ప్రోత్సహించిన డాక్టర్ సునీల్ కుమార్ చతుర్వేది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బానోత్ రెడ్డి, అధ్యాపక బృంద%శీ% ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# ఫిర్యాదు చేసినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

● బాధితుడు వేర్పుల మహేష్ ఆవేదన ఆరోపణ.



**శుభ తెలంగాణ :**తొర్రూరు డివిజన్ కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్ ఆరో వార్డులోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో కాలి ప్లాటులో పిచ్చి మొక్కలు పెరిగి పురుగులు దోమలు పాములతో అనేక ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నామని గత పది రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన నేటి వరకు ఈ విషయం గురించి పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధితుడు వేల్పుల మహేష్ ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో విలేకరులతో మహేష్ మాట్లాడుతూ ఆరో వార్డు అంబేద్కర్ నగర్లో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగి క్రిములు కీటకాలు దోమలు పాములు తిరుగుతూ పక్కనే ఉన్న ఇండ్లలోని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతున్నామని చెప్పడమే తప్ప ఎక్కడ పరిశుభ్రత కనిపించడం లేదని అన్నారు. గత పది రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన మరుక్షణమే సానిటరీ ఇన్స్పెక్టర్ ను పిలిచి అది శుభ్రం చేయించమని చెప్పినా కూడా నేటి వరకు శానిటరీ ఇన్స్పెక్టర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి జనావాసాల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలను శుభ్రపరిచి క్రిములు కీటకాలు పాములు దోమల నుండి రోగాల బారిన పడకుండా మమ్ములను రక్షించాలని మహేష్ కోరారు.

# 1,మరియు19సంవత్సర పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు.

**అయోధ్య పురం పిహెచ్ సి డాక్టర్ యమునా.**

**శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో నూలి పురుగుల నివారణ కార్యక్రమం చేపడుతున్నామని 1సంవత్సరం పిల్లల నుండి, 19 సంవత్సరాల పిల్లల వరకు ఈ నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా పిల్లలందరికీ వేయించాలని ఇంకా ఎవరికైనా తెలియకపోతే తెలిసినవారు తెలియజేయాలని అయోధ్య పురం పిహెచ్ సి డాక్టర్ యమునా తెలిపారు. గురువారం నాడు నుండి తప్పకుండా నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రతి గ్రామంలో చేపట్టబోతున్నామని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఉన్న పిల్లలందరికీ మాత్రలు వేయించే విధంగా తోడ్పాటు అందించాలని, కార్యక్రమంలో మండల ఐసిడిస్ సిడిపిఓ నీలోఫర్ ఆజ్మీ, పాల్గొంటారని డాక్టర్ యమునా తెలిపారు.



# అన్నారం గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రాన్నితనిఖీ చేసిన ఎంపీడీవో.



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలం అన్నారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం పిట్లం మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లల హాజరు రిజిస్టర్,పలు రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ....అంగన్వాడి కేంద్రంలో పిల్లల హాజరు శాతం తక్కువ ఉన్నందున ఇంకా పిల్లలు వచ్చేటట్టు చూడాలని,గైర్హాజరైన పిల్లలను బడికి వచ్చేటట్టు చూడాలని,గ్రామంలోని గర్భిణులైన బాలింతలకు సరైన పోషకాహారాన్ని పాలు,గుడ్డు ను అందించాలని,అంగన్వాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అంగన్వాడి పిల్లలకు రోజు తప్పకుండా గుడ్డును అందించాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్,ఆయమ్మ పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

ఛలో రాజ్ భవన్ సందర్భంగా అరెస్టులను ఖండిస్తూ నిరసన



**శుభ తెలంగాణ :**కేంద్రం ప్రభుత్వం తీసుకోవచ్చిన జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిన్న %ాఖీ×% రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన ఛలో రాజ్ భవన్ సందర్భంగా అరెస్టు చేయాడాన్ని నిరసిస్తూ తొర్రూర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... ఈ నూతన విద్యా విధానం చదువులలో కాషాయ కారణను పెంచే లాగా ఉంది అన్నారు..ఈ నూతన విద్యా విధానం వలన విద్య వ్యవస్థ మొత్తం కార్పొరేట్ చేతుల్లోకి పోయే విధంగా ఉంది అన్నారు..దానితో ఈ విద్యా విధానాన్ని అమలు చేసే ముందు ఎలాంటి సలహాలు ,సూచనలు తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు..ఈ దేశంలో నూతన విద్యా విధానం వలన రిజర్వేషన్లు ఎత్తివేసే పరిస్థితి వస్తుంది అన్నారు...అలాంటి విద్యా విదానాన్ని బిజెపి ప్రభుత్వం బలవంతంగా చాలా రాష్ట్రలలో ప్రవేశ పెట్టాడానికి కుట్రలు చేస్తుంది అన్నారు..కావున తక్షణమే జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్,ఎఫ్,ఐ తొర్రూర్ మండల కార్యదర్శి అమీర్,నాయకులు ప్రవీణ్,అఖిల్ ,వినయ్,మహేష్,ప్రమోద్ పాల్గొన్నారు

# టేకులపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ఏర్పాటు చేయాలి

## విద్యారంగా సంక్షేమ హాస్టల్లా సమస్యల పరిష్కారం కై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంఘర్షణ సైకిల్ యాత్ర

**టేకులపల్లి ఆగస్టు 2 శుభ తెలంగాణ** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో జులై 25నుండి ఆగస్టు 7వ తేదీ వరకు జరిగే సంఘర్షణ సైకిల్ యాత్ర ఈరోజు టేకులపల్లి మండలం కేంద్రానికి చేరుకున్నది. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భయ్యా అభిమన్యు అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యాసంక్షేమమే ధ్యేయంగా ప్రకటించింది. కానీ అధికారం చేపట్టి నేటికీ 9 సంవత్సరాలు పూర్తవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారం చేసిన పరిస్థితి లేదు అని అన్నారు. రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు మాత్రం ఆకాశాన్ని అందుతున్నాయి కానీ పేద విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదు అన్నారు. నేడు జిల్లాలో ఉన్న హాస్టల్ సమస్యలు నిలుమూలంగా మారాయి. ప్రభుత్వ విద్య సంస్థలు మరింత దారుణంగా తయారయ్యాయి అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీసం వసతులు కూడా లేవు అని అన్నారు. జిల్లాల కొత్తగా ప్రారంభించిన గురుకుల ఇప్పటికి సొంత భవనాలు లేవు అద్దె భవనాల్లో ఆరుకూర వసలతో నడుస్తున్నాయి అని వారన్నారు. కొన్నిట్లో లెక్చరర్స్ ఉపాధ్యాయులు వార్డెన్స్ కూడా లేరు వందల సంఖ్యల పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని అన్నారు. మరో పక్క ప్రభుత్వం విద్యను బలోపేతం చేయాలని మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో తెలుస్తుందని అన్నారు.




విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఆస్తులకు ఇస్తున్న సన్నబియ్యం మిల్లర్ల వద్దనే కేజీకి 32 రూపాయల చొప్పున కొనుగోలు చేసి హాస్టలకు కేజీ రూపాయి చొప్పున ఇస్తున్నారు కానీ దొడ్డు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసిన బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని అన్నారు దీని ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందరం లేదని అన్నారు విద్యార్థుల్లో బలహీనత ఏర్పడుతుందని అన్నారు . ప్రభుత్వ విద్యాసంస్థల్లో జిల్లాలో లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు కానీ సౌకర్యాలు మంచినీళ్లు మురుగుదొడ్లు మూత్రచారాలు ఫర్నిచర్ లేవు అదే విధంగా లెక్చరర్స్ ఉపాధ్యాయులు వార్డెన్సు కూడా పరిస్థితి జిల్లాలో ఉందని అన్నారు. విద్య అభివృద్ధికై ఉద్యమాలను నిర్మితం అధ్యయనం పోరాటం చదువుతూ పోరాడు చదువుపై పోరాడు అని నినాదంతో శాస్త్రీయ విద్య రంగా సమస్యలు పరిష్కారం కొరకై జరిగే సంఘర్షణ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిస్తుందని అన్నారు. జిల్లాలో ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యలు పరిష్కారం ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్ కుమార్ ఉపాధ్యక్షుడు భూపేందర్ బోడా అభిమిత్ర పాటల గోపి నాగ కృష్ణ ఇండియా డి వెంకటేష్ రామ్ చరణ్ ప్రవీణ్ పవన్ అనిల్ గణేష్ శ్రీరామ్ నరేందర్ హర్ష శివ నవీన్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# వరి నారు పై సరికొత్త ఆలోచన




**శుభ తెలంగాణ :** అధిక వర్షాలతో సతమతమవుతున్న రైతులు ఇప్పటికే వేసిన తమ పంటలను ఎలా కాపాడుకోవాలో సరికొత్త ఆలోచనలతో ప్రయోగాలు చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్ర యువ రైతులు ఎర్రం అరవింద్, గౌరు శివశంకర్ లు సరికొత్త ఆలోచనతో తమ వ్యవసాయ క్షేత్రంలో ఇటీవల అధిక వర్షాల కారణంగా నారుమళ్లు రెండు సార్లు వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో,కాస్తో కూస్తో మొలిచిన విత్తనాలను పక్షులు, వర్షాల బారినుండి కాపాడుకోడానికి చీరలను వరినారుపై ఒక అడుగు ఎత్తులో పైకప్పుగా ఏర్పాటు చేశారు. దీనితో వరి నారుకు ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు. ఈ సరికొత్త ఆలోచన చేసిన యువ రైతులను అందరు ప్రశంసిస్తున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పల్లె రవికుమార్ గౌడ్



**శుభ తెలంగాణ ::** పలువురిని పరామర్శించిన కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

జనగామ జిల్లా,కొడకండ్ల మండలం,రామవరం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన కల్లు గీత కార్మికుడు చెరుకు సైదులు కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి కల్లుగీత కార్పొరేషన్ నుండి 25000/- ఆర్థిక సహకారం అందించిన తాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ గారు,అనంతరం బొమ్మగని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు వారి వెంట రాష్ట్ర గౌడ నాయకులు బొమ్మగాని విక్రమ్ గౌడ్,సర్పంచ్ శిరీష మల్లేష్, దండంపల్లి సోమయ్య,దేశగని నాగరాజు గౌడ్, ఉపసర్పంచ్ దేషగాని సోమయ్య ఎంపీటీసీ మనమ్మ,రాజిరెడ్డి, బీరఎస్ మండల అధ్యక్షులు రామోజీ కుమార్ గౌడ్,కొమురయ్య గౌడ్, పర్శా రాములు గౌడ్, కార్తిక్ గౌడ్, రఘు గౌడ్,వెంకన్న గౌడ్ వార్డ్ మెంబర్ మహేందర్ గౌడ్, అశోక్ గౌడ్,విజయ్ గౌడ్ యాకయ్య గౌడ్ శివమూర్తి గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

# గుండె పోటు చనిపోవటం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన ఆవుల లచ్చయ్య గుండె పోటుతో చనిపోడము తో వారి కుటుంబ సభ్యులకు టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ ఏమ్మెల్యే నెనావతు బాలునాయక్ ప్రగాఢ సానుభూతి తేలిపారు కుటుంబ సభ్యులను ఓదర్చారు ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ గడ్డం పురుషోత్తం రెడ్డి డొథిరెడ్డి ఎన్ఎస్ యూఐ నాయకులు కుమార్ నాయక్ గార్లపాటి పెద్దీరాములు గార్లపాటి వెంకటయ్య మేండే వెంకటయ్య నెల్వలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండ్ల నాగయ్య యూతూ కాంగ్రెస్ పొలాగోని మహేష్ గౌడ్ గజ్జల మల్లారెడ్డి గజ్జల వెంకట్ రెడ్డి వలిశట్టి రవి అంగిరేకుల మహెషు బోమిడి శ్రీను గుయ్యం మలేష్ గార్లలపాటి కొండల్ గార్లపాటి వెంకటయ్య శట్టిపల్లి యాదయ్య శట్టిపల్లి ఈద్దయ్య కడారి దశరథ తుళ్ళ రాజు యాదవు భూతం మల్లెషు తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య......

**శుభ తెలంగాణ :** బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాకు నూతనంగా విచ్చేసిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ని, మరియు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య వారి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన నూతన కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి ఆలేరు మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరినట్టు తెలియజేశారు. కార్యక్రమంలో %దీ=వా% పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మోటకొండూరు వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, %ూవీజ% డైరెక్టర్ పత్తి వెంకటేష్, %దీ=వా% పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబంక, పచ్చ దోమ సమస్యల నివారణ మార్గాలు.

- జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీనారాయణ.
- మండల వ్యవసాయ అధికారి అల్లే.రాకేష్.

**మహబూబాబాద్ శుభ తెలంగాణ:** గూడూరు మండలంలోని పోనుగొడు, గాజుల గట్టు గ్రామాలలో మహబూబాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీనారాయణ కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి శాస్త్రవేత్తలు రాంబాబు మరియు కిషోర్ లు ప్రతి పంట మరియు వరి నార్లు మరియు వరి పంట పొలాలను సందర్శించడం జరిగింది. డయాగ్నస్టిక్ ఫీల్డ్ విజిట్స్ లో భాగంగా ఈ క్షేత్ర పరిశీలనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాలతి మాట్లాడుతూ ప్రతి పంటలో ప్రస్తుతం పేను బంక మరియు పచ్చ దోమ సమస్యలు ఉన్నాయని గమనించామని దీనికోసం రైతులు థయమెథోక్షం లీటరు నీటికీ 0.2 మిల్లీలీటర్లు మరియు అజా డిరక్టిన్ 1500 పిపిఎం లీటరు నీటికీ 5 మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలి. లేదా అసిటమిప్రైడ్ లీటరు నీటికీ 0.2 మిల్లీలీటర్లు మరియు అజా డిరక్టిన్ 1500 పిపిఎం లీటరు నీటికీ 5 మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలి.

వరి నారుమల్లలో నీటి ముంపుకు గురై పసుపు రంగులోకి మారిన నారుమల్ల లో కార్బన్డజమ్ లీటర్ నీటికి 1 గ్రామ్ చొప్పున మరియు 19:19:19 లీటరు నీటికి ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయవలెను. ఒక వారం తర్వాత నాటు వేస్తామన్నారు ఎకరానికి సరిపడే నారుమడిలో 800 గ్రాముల కార్బోఫురాన్ 3%స్త్ర% గుళికలను వేయాలి. వరి నారు వేసే సమయంలో యూరియాతోపాటు పొటాషియం కూడా కలిపి రైతులు ప్రధాన పొలంలో వేసుకోవలెను. దీనివలన మొక్కకు రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు గింజ నాణ్యత బాగా రావడంలో తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అల్లే.రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారి పొనుగోడు క్లస్టర్ తదితర రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే: వెలిమినేటి సురేష్



**శుభ తెలంగాణ :** తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ అన్నారు రాష్ట్రంలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, బిఆర్ఎస్ పాలనలో ప్రజలంతా విసిగిపోయారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. వలిగొండ మండలంలో పలువురు పార్టీ మారినంత మాత్రాన పార్టీకి ఎటువంటి నష్టం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడవద్దని భువనగిరి నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరు ఎన్ని పార్టీలు మారినా కార్యకర్తలు పార్టీ మీద ఉన్న అభిమానంతో ఎవరూ మారలేదు కనుక వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి ఖిలా పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన తెలియజేశారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ గురుకులాలు

## చదువు కొనలేకనే గురుకులాల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు



**వలిగొండ ఆగస్టు 3 శుభ తెలంగాణ :** ప్రస్తుత విద్యా విధానంలో భాగంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ గురుకులాలు పనిచేస్తున్నాయి. ప్రైవేట్ లో విద్య అభ్యసించినటువంటి విద్యార్థులు ఏ విధంగానైతే పై చదువుల్లో రాణించగలుగుతున్నారో ఈ ప్రభుత్వ గురుకులాల్లో చదివిన విద్యార్థులు మెరుగైన ప్రతిభతో మంచి మంచి ఉద్యోగాలు సంపాదించిన వారు ఉన్నారు. ఒక్క విద్యలోనే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటల్లోనే ప్రతీ కార్యక్రమంలో గురుకుల విద్యార్థుల పేరు మారుమోగుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**ఉత్తీర్ణత శాతంలోనూ గురుకులాలదే హవా**

ప్రస్తుతం సమాజంలో విద్య ఒక వ్యాపారం అయింది పేదవారు అదే విధంగా మధ్య తరగతికి చెందిన వారి పిల్లలు చదువుకోవడానికి ప్రైవేటు పాఠశాలలకు వెళితే అధిక ఫీజులు భారమవ్వడంతో చదువు కొనలేక వారు ప్రభుత్వ గురుకులాలను ఆశ్రయిస్తున్నారు. ఎందుకంటే ప్రభుత్వ గురు కులాలలో చదువుకున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చదువుకున్న విద్యార్థులతో ఏమాత్రం దీంట్లోనూ తీసిపోవట్లేదు.

ప్రతి గురుకులంలో కూడా నాణ్యమైన విద్యను అందించడంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉండటం చేత వారికి సమయానికి చదువుతోపాటు రుచికరమైన భోజనం ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు పరిశీలించుటకు అందుబాటులో నర్సులు హాస్టల్లో ఉండటం చేత వారికి ఏ విధమైన లోటు లేకుండా ఉంటుంది. ఈ ప్రభుత్వ గురుకులాలలో ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధను ఉపాధ్యాయులు పెట్టి వారి ప్రతిభను వెలికి తీయడానికి నిరంతరం శ్రమిస్తున్నారు.




# బలపాల రైతు వేదికలో నర్సరీ చట్టంపై అవగాహన సదస్సు.



**డోర్నకల్ ఆగస్టు 2, శుభ తెలంగాణ:** 2017 నర్సరీ చట్టం నియమ నిబంధనల గురించి కురివి మండలం బలపాల రైతు వేదిక లో నర్సరీదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి కే సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారంగా నర్సరీ యజమానులు ఉత్పత్తి చేసిన వివిధ రకాల మొక్కలు , మిరప నారు ధరల గురించి వివరించారు నర్సరీలలో పసుపు రంగు నీలిరంగు జిగురు పట్టాలను అమర్చాలని షేడ్ నెట్ చుట్టు మూడు అడుగుల మేర కలుపు మొక్కలు ఉండకుండా చూడాలని అన్నారు అదేవిధంగా నర్సరీ యజమానులు ఐదు రకాల రిజిస్టర్లు పూర్తి వివరాలతో నిర్వహించాలన్నారు రైతులకు ప్రభుత్వం సూచించిన ధరల మేరకే నారు విక్రయించాలని లేనిపక్షంలో నర్సరీ చట్టం ప్రకారం 50 వేల జరిమానా లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా నర్సరీ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని చట్ట ప్రకారంగా వివరించారు 2023 సంబంధించి లైసెన్సులను అందజేశారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు అనిత విష్ణు అరుణ్ రాకేష్ కురవి కేసముద్రం మరిపెడ డోర్నకల్ మండలాల నర్సరీ యజమానులు ప్రభాకర్, నరేష్, వెంకట్, మరో 81 మంది పాల్గొన్నారు

# మహిళల కోసం ప్రత్యేకమైన రవాణా వ్యవస్థ అయిన 18వ "షి" షటిల్ ప్రారంభం



**శుభ తెలంగాణ :** ఈరోజు, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో 18వ షీ షటిల్‌ను అదనపు సీపీ, అవినాష్ మొహంతి ఫ్లాగ్ ఆఫ్ చేసారు మరియు ఈ షీ షటిల్ బాలానగర్ వై-జంక్షన్ నుండి కూకట్‌పల్లి వై-జంక్షన్ మీదుగా ఏవీనియన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కొత్త మార్గాన్ని కలుపుతుంది. ఎల్.టీ.డి. (అవినెన్ ఇండియా) ప్రాంగణంలో క్యాపిటల్ ల్యాండ్ అత్రియే భవనాలు, ఎస్ సి ఎస్ సి ప్రతినిధులు, అవినెన్ ఇండియా యొక్క సీనియర్ మేనేజ్‌మెంట్ మరియు ఇతర పోలీసు అధికారులు ఉన్నారు. అవినెన్ ఇండియా యొక్క 25వ వార్షికోత్సవం సందర్భంగా ఫ్లాగ్ ఆఫ్ చేయబడిన ఈ బస్సు, మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న దాని సి.ఎస్.అర్ చొరవలో భాగంగా, అవినెన్ ఇండియా ద్వారా మూడు సంవత్సరాల పాటు మద్దతునిస్తుంది. ఆవిష్కరణ కార్యక్రమంలో అవినెన్ ఇండియా నాయకత్వ బృందం ఆనంద్ సుబ్రమణి మరియు రఘు గణేశన్ ప్రాతినిధ్యం వహించారు.

ప్రస్తుతం, బాలానగర్ ప్రాంతం నుండి రహేజా మైండ్‌స్పేస్‌కు వెళ్లే మహిళలు రెండు బస్సులను మార్చాలి లేదా షేర్డ్ ఆటోలు / ఆటోలు వంటి ఇతర ప్రజా రవాణాను ఉపయోగించాలి. కొత్త ప్రాయోజిత "షి" షటిల్ అనేక ఐటి మరియు ఐ టి ఈ ఎస్ కంపెనీలు మరియు ఐటి పార్కులను కవర్ చేస్తూ బాలానగర్ / కూకట్‌పల్లి ప్రాంతాల నుండి వచ్చే మహిళలకు చివరి మైలు కనెక్టివిటీని అందిస్తుంది.

ఎస్ సి ఎస్ సి సెక్రటరీ జనరల్ రమేష్ కాజా మాట్లాడుతూ, "టీ ఎస్ ఐ ఐ సి /తెలంగాణ ప్రభుత్వం మద్దతుతో మేము 2015లో రెండు "షి" షటిల్‌లతో ప్రారంభించాము, ఈరోజు ప్రారంభంతో, ఈ చొరవతో మేము పద్దెనిమిది "షి" షటిల్‌లను స్కేల్ చేయగలిగాము. చివరి మైలు కనెక్టివిటీని అందించడం ద్వారా మహిళలకు సురక్షితమైన ప్రయాణం కోసం ఉద్దేశించిన ఈ ప్రత్యేకమైన చొరవకు మద్దతు ఇవ్వడానికి అవినెన్ ఇండియా ముందుకు వచ్చినందుకు మేము సంతోషిస్తున్నాము. ఎస్ సి ఎస్ సి యొక్క "షి" షటిల్ దేశంలో ఎక్కడైనా ఒక ప్రత్యేక కార్యక్రమంగా కొనసాగుతోంది.

ప్రారంభోత్సవం గురించి మాట్లాడుతూ, అవినెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, కర్లు రంభాల మాట్లాడుతూ, "ఎస్ సి ఎస్ సి యొక్క "షి" షటిల్ చొరవకు మద్దతు ఇవ్వడం మాకు సంతోషంగా ఉంది, ఇది మహిళా షటిల్ సర్వీస్, ఇది ఐ టి కారిడార్ వైపు ప్రయాణించే చాలా మంది మహిళలకు ప్రయోజనం చేకూరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. బాలానగర్ వై-జంక్షన్, హైదరాబాద్ నుండి గత 25 సంవత్సరాలుగా, అవినెన్ ఇండియా మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలకు మద్దతునిస్తోంది మరియు ఇది ఆ తత్వానికి పొడిగింపు. మహిళా ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎస్ సి ఎస్ సి ప్రారంభించిన 18వ షీ షటిల్ ఇది. ప్రముఖులు అవినాష్ మహంతి, ఐపిఎస్., సైబరాబాద్‌లోని అదనపు సి పి, ఎం ఎస్. నైతిక ఫాంట్, ఐపిఎస్., డి సి పి డబ్ల్యూ %డ% సి ఎస్ డబ్ల్యూ, సైబరాబాద్, ప్రత్యూష శర్మ, జె టి. సెక్రటరీ మహిళా, ఫోరమ్ ఎస్ సి ఎస్ సి,. ఆనంద్ సుబ్రమణి, గ్లోబల్ ప్రెసిడెంట్, అవినెన్, రఘు గణేషన్, అధ్యక్షుడు, అవినెన్, మాధవి, వి.పి ఫైనాన్స్ మరియు ఇతరులు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం

● ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ, ఎం విజయ






**శుభ తెలంగాణ :**తల్లి పాలు బిడ్డకు అమృతమని ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్.విజయ, ఎం. విజయ అన్నారు. బుధవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి, ముంగిమడుగు గ్రామాలలో తల్లిపాల అమృత ఉత్సవాల పురస్కరించుకొని గర్భిణీలు బాలింతలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. బిడ్డ రోగాల బారిన పడకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయని, పుట్టిన బిడ్డకు తల్లి పాలుపడితే బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పసి పిల్లలకు అమృతం వంటి తల్లిపాలు, వాటి విశిష్టతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నీరజ, అరుణ, కవిత, నీల, ఆనమా, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశా కార్యకర్త ముచం, గర్భిణీ బాలింతలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇచ్చి పదవులతో గౌరవించడం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు.**

**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన కుర్ర సత్యనారాయణ ని ఆయన నివాసంలో నీలం మధు ముదిరాజ్ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీలో కష్టపడిన వారందరికీ సముచిత స్థానాన్ని కల్పించడం బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే సాధ్యమైంది అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు,బీఆర్ఎస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణని ఎమ్మెల్సీగా ఎంపిక చేయటం మన ప్రాంతానికే గర్వకారణం అన్నారు ఆయన సేవలు మనమందరం వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజు, పటేల్ మహేష్ ముదిరాజ్, తుడుము శ్రీను, సాయి రాజ్, మెట్టు రాజు ,వెంకన్న ,పాండు, అనిల్, కరణ్, ఎస్ గోపాల్ ,మంజలి శ్రీను, చెవ్వ రమేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు

## టీచర్ల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

**టిపిటిఎఫ్ జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి**

**టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు వేణుగోపాల్**





**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**టీచర్ల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని టిపిటిఎఫ్ జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని కౌసల్యదేవిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయుని దంతాలపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల రామానుజపురంకి కేటాయించారని అన్నారు. మండలాన్ని యూనిట్ గా చేసుకుని అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరం ఉన్న పాఠశాలలో కేటాయించాలని పేర్కొన్నారు. ఒక మండలం నుండి ఇంకో మండలానికి సర్దుబాటు చేయడానికి వీలులేదు, అయినప్పటికీ నిబంధనలను అతిక్రమిస్తూ మండలాల పరిధి దాటి చేపట్టిన టీచర్ల సర్దుబాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోఆర్డినేషన్ మీటింగు నిర్వహించకుండా అధికారులు వారి ఇష్టారీతిన ఉపాధ్యాయులను పిల్లలు లేని పాఠశాలకు, పిల్లలు తక్కువగా ఉన్న పాఠశాలకు ఉపాధ్యాయుల కోరిక మేరకు డిప్యుటేషన్లను ఇవ్వాలని కోరారు. లేనిచో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, వీటిని రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని తెలియజేశారు.

## పశువులకు గాలికుంటు, నట్టల నివారణ టీకాలు



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు,నట్టల నివారణ టీకాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ వనజ గోవర్ధన్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని రైతులందరూ పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. 200 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందని ,పశువులకు టీకాలు వేయడం వల్ల రోగాల నుండి కాపాడుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు పసుల రాజేందర్, వీడిసి చైర్మన్ ఎన్కొల రాజన్న ,సాగర్, మల్లయ్య కొమురెల్లి, పశు వైద్య సిబ్బంది పశు వైద్యాధికారి గౌతమ్ రాజ్, జ్యోతి, వి ఎల్ ఓ సరస్వతి, ప్రణీత్ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయ నేతకి జనబంధు బిరుదు



**శుభ తెలంగాణ :**మన ప్రియతమ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ =బౌ% శాఖ మంత్రి హైదరాబాద్ రవీంద్ర భారతిలో శాంతి కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో "జనబంధు" బిరుదును అందుకుంటున్న సందర్భంగా పెద్దవంగర మండలం నుండి బయలుదేరిన మండల %దీ=వా% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మరియు పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, తొర్రూర్ మాజీ %వూవీజ% చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి,%ఖీూజూ% మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్,మండల నాయకులు శ్రీరామ్ సుదీర్,విశ్వానదుల జ్ఞానేశ్వర చారి, చిన్నవంగర గ్రామ రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి,రాజమన్సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, పోచంపల్లి ఉపసర్పంచ్ బానోత్ చంద్రశేఖర్,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు భూక్యా పాండు,మండల యాదవ సంఘం నాయకులు నిమ్మల శ్రీనివాస్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, మండల %దీజ% సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్రసాని సమ్మయ్య, %దీ=వా% నాయకులు జాటోత్ హేమని,ధరవత్ జగన్, రాసాల వెంకట సోములు, గిరాగాని రవి తదితరులు పాల్గొన్నారు..

## కోనేరు చిన్నికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బిజెపి నాయకులు



**శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని ) పుట్టినరోజు సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హాతీరామ్ నాయక్ శాలువా పూల బొకేతో సత్కరించారు ఈ కార్యక్రమం లో ఇల్లందు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ బాలగాని గోపిక్రిష్ణ జిల్లా అధికార ప్రతినిధి రాంచందర్ నాయక్ యువమోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు మురళీ బీజేపీ టేకులపల్లి మండల అధ్యక్షులు దారావత్ బాలాజీ నాయక్ యువమోర్చ నాయకులు రాజత్ కోరి ఉపాధ్యక్షులు బాధవత్ సురేష్ నాయక్ కిసానమోర్చా మండల అధ్యక్షులు దారావత్ బాల ప్రకాష్ రాజు తదితరులు పాలుగోన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగురత దివాస్ కార్యక్రమం భీమ్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం పలు నేరాలపై నాటక రూపంలో కళాబృందం సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. డయల్ 100 ప్రాధాన్యత,సైబర్ నేరాలు, ఓటిపి ,సైబర్ క్రైమ్, టోల్ ఫ్రీ నెంబర్ 1930, సిసి కెమెరాల ప్రాధాన్యత,రోడ్డు భద్రత నియమాల గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ గల్ ఎస్సై హరిబాబు, ఏఎస్సై చిరంజీవులు, ఎంఈఓ స్వామి, కళాబృందం సభ్యులు విక్రమ్ ,సీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా గ్రూప్ బాధ్యత అడ్మిన్ దే

**వలిగొండ మండల ఎస్సై పెండ్యాల ప్రభాకర్**



**శుభ తెలంగాణ :**(ఇప్పుడున్న ప్రస్తుత సమాజంలో చిన్నలు పెద్దలు వృద్ధులు చేతిలో సెల్ ఫోన్ లేకుండా ఒక గంట సమయం గడపకుండా ఉండటం పక్కన మాట్లాడడానికి మరో వ్యక్తి ఉన్నా కూడా తన చేతిలో ఉన్న ఫోన్ తోనే సమయాన్ని వృధా చేస్తున్నారు. సెల్ ఫోన్ చేతిలో ఉంది కదా అని ఎప్పుడు పడితే అప్పుడు సోషల్ మీడియా గ్రూపులలో ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా మెసేజ్లు పెడితే ఆ యొక్క బాధ్యత ఆ గ్రూప్ అడ్మిన్ దే అని వలిగొండ మండల ఎస్సై పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా మెసేజ్లు పెట్టరాదు అని సమయపాలన లేకుండా గ్రూపులలో సందేశాలు పెట్టి ఆ గ్రూప్ సభ్యులను ఇబ్బందులకు గురి చేయరాదని గ్రూపులలో మెసేజ్ ఫార్వార్డ్ చేసేటప్పుడు నిజానిజాలు తెలుసుకొని ఫార్వార్డ్ చేయాలన్నారు. ఒక సమస్యను గ్రూపులో తెలియపరిచేటప్పుడు దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకున్నాకనే గ్రూపులలో పొందుపరచవలెను వ్యక్తిగత విమర్శలు చేయరాదని కూడా ఆయన తెలియజేశారు పై విషయాలను వివిధ గ్రూపులలో ఉన్న అడ్మిన్స్ లు సభ్యులు గమనించగలరని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## గౌడ గీత పనివారల కు సేఫ్టీ మ్తెకు ముస్తాదులు, టీవీఎస్ టూవీలర్ లు కేటాయించాలి..

**గౌడ యువకులకు ఉపాధి కోసం పూచీకత్తు లేకుండా 5లక్షల లోన్ ఇవ్వాలి..**

**శుభ తెలంగాణ :**గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట గీత పనివారల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గీత పనివారల సమస్యలపై యం ఆర్ ఓ గారికి వినతిపత్రం అందజేసారు... ఈ సందర్భంగా గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య గారు మాట్లాడుతూ, ప్రభుత్వం గీత పనివారల సమస్యలపై దృష్టి పెట్టి మా సమస్యలను పరిష్కారం చేయాలని, పాతకాలం మ్తెకు ముస్తాదులతో సేఫ్టీ లేక ఎంతోమంది గీత పనివారలు తాటిచెట్టు పైనుండి పడి వికలాంగులుగా మారడం, దురదృష్టవశాత్తు కొందరు చనిపోవడం కూడా జరుగుతోందని, ఇంతటి ప్రమాదకర వృత్తిని కొనసాగిస్తున్న గౌడన్నలకు, సేఫ్టీ తో కూడిన కొత్త టెక్నాలజీతో కూడిన మ్తెకు ముస్తాదులు ప్రభుత్వం మే తయారు చేయించి గీత పనివారల కు ఇవ్వాలని, అదేవిధంగా దూరం ప్రయాణం చేసి తాటిచెట్టు ఎక్కడం, కల్లును తరలించడం కోసం టూవీలర్ టీవీఎస్ ను అందజేయాలని, యువకులకు ఇతర ఉపాధి అవకాశాలు కల్పించడానికి 5 లక్షల లోన్ సౌకర్యం కల్పించాలని, గీత కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించి ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయాలని కోరారు.. వినతి పత్రం ఇచ్చిన వారిలో గీత పనివారల సంఘం నాయకులు బాలగోని మల్లయ్య, లగ్గోని యాదయ్య, కూనూరు సుధాకర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు...

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com